ఆ చేతి మూపులో ఆ చర్మపు పెట్టెమీద "గౌనుకేసు" యని వ్రాయబడి వుండడం గమనించింది.

వెంటనే ఎలుగెత్తింది. "లోకంలో నాదొక్కటే పేటెంటు అనుకొన్నాను. రెండు గౌనుకేసు లున్నాయా? లోకంలో రెండున్నాయి?" అంటూ. ఇన్‌స్పెక్టరు రెండు గౌనుకేసులూ ఒకదగ్గఱకు తీసి, కొలిచి, మూతలెత్తి, చాయలు గీటురాచినట్టు విమర్శించి, "గరుగూ, నునుపూ, మెరుగూ, తళుకూ" అన్నీ తూచా తప్పకుండా సరిపోతూంటే ఆ రెండు పెట్టెల్ని కేటా యించలేక ఆమెకు క్షమార్పణ చెప్పి ఆమె మోమున నిర్దోషిత్వం కంటూ నిష్క్రమించేడు.

నేత్రానందరావు Women are always distinguished! ఆడవాళ్లెప్పుడూ జగత్తునకెరుకే. మీరుకూడా గౌనుకేసులని వ్రాసుకోవడం ఎందుకు?" అన్నాడు ఆమెతో. సక్రందనమ్మ "ఎక్స్‌కర్షన్ ఎక్సైట్‌మెంట్! ప్రయాణపుటిది!" అని జవాబుచెప్పింది.

.... .... .... .... ....

## విజయమెవరిది •

బండిగూడుకంటె ఎత్తుగా లేని—గొప్పదికాని ఒకానొక గుడిసె. ఆ గుడిసె ముంగిటి అపర కల్పవృక్షంలా లేచిపోయిన ఒకానొక తాళసాలం.

లోని పడుచుకు గుండె కుదుపుకూడా లేనంత నిశ్శబ్దం గుడిసెలో—ఈవల ఏటంబాంబు లూరికే పడుతూవున్నంత విప్లవ సూచనగా తభీతభీమని తాళఫల పతనం.

ఆ పల్లెలో వి. జె. ఉత్సవాలు నాడు జరుగుతూవున్నాయి. ఊరేగింపులో పాడుతూన్నారు ప్రజలు.

" మనరాజు నెగ్గాడు - మనకు భయమేల ?
మిత్రమండలివాండ్లు - మేటి విలుకాండ్లు "

అని పాడుతూ ఆడుతూ యున్నారు. ఒక ఫాదరీదొర ఆ గుంపుమధ్య నించోని " హిప్, హిప్ హురా " యని హెచ్చరిస్తూ వున్నాడు.

చెంగలమ్మ గుడిసెముందుగా రహదారీనే వెడుతూవుంది వూరేగింపు, చెంగలమ్మ గుడిసెఅంటే పైనవివరించిన గుడిసె. ఆ గుడిసెలోని పడుచుపేరు చెంగలమ్మ.

మనరాజు నెగ్గాడ ? - నామగడు నెగ్గాడ ?

అన్నట్లు ప్రశ్నార్థకంగా నిలుచుంది తలుపోరగా తీసుకు వూరేగింపు చూస్తూ—" నీ మగడు నెగ్గితే నీ యింటికి తిరిగి జయజయ ధ్వానాల్తో నీ మగడు యీ పాటికి తిరిగిరాడూ ? " అనేది ఆమె ప్రశ్నకు జవాబై ఆమెకళ్ళల్లోకి నీళ్లుదించింది ; ఊరేగింపు ఆ గుమ్మం గడచి పోవడంలో వీధి ఆమెకు సర్వ శూన్యంగా కనబడింది. చెంగలమ్మకు—వీధేకాదు విశాల విశ్వ మంతా విఱిచి పొయిలో పెట్టునట్టు అయిపోయింది.

చెంగలమ్మ ముంగిట్లోకి వచ్చి నిలుచుంది ఎవరికోసమో అన్నట్లు. " ధరకల్వాటుండు " అనే పద్యంలోలాగు ఒక తాటి పండు ఆమె నెత్తిమీద పడింది. " తచ్చిరమున్ తత్ఫల పాత వేగమున వచ్చెన్ శబ్దయుక్తముగా. "

చెంగలమ్మ ఆ ఆపదకోపలేక నేలకొాజిగేటంతలో ఒక యోధుడు వుజయోద్ధతి జోళ్ళ చప్పుడుచేసికొాంటూ వచ్చి వచ్చి

చెంగలమ్మ నేలకు, తల పగిలి పడిపోవడంల్లో ఆమెను పట్టు కున్నవాడై తనయొడిలో పెట్టుకుని తనసంచిలోని నీళ్ల ఆమె ముఖాన కొడుతూ రిచ్చపోసాగాడు. రిచ్చపాటులో నా ప్రేమకు పరమావధి ఇదియేనా? నా విజయానికి తుదిఫలితమిదేనా? బ్రతుకవూ? చెంగలమ్మ! బ్రతిమలాడినట్టి ఆమె గెడ్డం పట్టుకు ముఖము కనుగోసాగాడు.

చెంగలమ్మ ఆలాతన కనుదోయి తెరచి "వచ్చేవా? నీదేనా విజయం?" యని అడిగింది కడాపటి యుసురు విడుస్తూ!

యోధుడు మనదే—నాదే అంటూ తన మొలనున్న బాకుతో రొమ్మున గుచ్చుకు రుధిరమార్గాన్నే వైకుంఠ సదనము చూరగొన్నాడు.

గుడిసె ముంగిట తాళఫల పతన మెప్పటివలెనే తఫీ తఫీ మని విప్లవపు ప్రేలుడు గుండుల్లా ధ్వనిచేస్తూనేయుంది కాని గుడిసెపైన నరమానవుల గుండెలు రెండుమాత్రం తిరిగి ధ్వనించలేదు.

.... .... .... .... ....

# కవిత్వాపుటీడు

సర్వసాధారణంగా తల్లులులేని పిల్లలు, మేనత్తలదగ్గరో మేన మామ దగ్గరో పెరుగుతూ ఉంటారు. అలాపెరిగే వాళ్ళలో వొకడు "విశ్వంభరుడు."

విశ్వంభరున కన్నీపోగుచేస్తే ఆరేళ్లు. కాని ఆరోనెల్లోనే "అత్తమాఁవ" అనడం వచ్చింది. "ఉంగ" తోటే ఊసులాడ్డం